


## ఊహ

ఆశకునివాసమైన నిరుపేద బ్రాహ్మణుడు రామయ్యా మా మామయ్యా యింటికి నువ్వుల దానముకు వచ్చెను. దానముగొని రామయ్యా ఆరోజు సుష్టిగ భోజనముచేసి ఎత్తైన మా అరుగుమీద శిరమ్ముక్రింద నువ్వుల మూట నిడుకొని పడుకొన్నాడు. పడుకొని ఏమియు నుబుసుపోక తలగోకికొనగా ఒక నువ్వు గింజ వ్రేలిగోటిలో చిక్కుకొనియెను. దానినతడు తీసి, చూసి, ఇంక డిటెక్టివ్ భరద్వాజగారిలా ఊహ కుపక్రమించి ఇట్లనుకొనియెను. ఈ గింజను పాతిన నదియొక మొక్కఅగును. ఆ మొక్కకు వచ్చిన గింజలు మరల వేసినచో కొన్ని మొక్కలగును. అవి వేసిన బస్తానువ్వులు...పదిబస్తాలు... అలా...జమీందారు నవుతాను. అపుడు జమీందారీ కుటుంబములోని చక్కని చుక్కనొక్కదానిని గట్టుకొనియెదను. ముద్దులపట్టినొకనిని కనియెదను. అపుడు శ్రీమతి పతిగారూ! మీపుత్రునొక సారి యెత్తుకొనుడని బ్రతిమాలుతుంది. అబిడ్డను యిట్లు ముద్దుపెట్టుకొందునను కొని అరుగు చివరపరుండుట వలన మూతి వద్దనున్న మూటను ముద్దిడుకొనబోయి ముందుకుపడి మూతి పళ్ళు మూడూ విరుగగొట్టుకొన్న వాడయ్యెను. అటువంటి లేనిపోని యూహలకు బోయిన యిటువంటి అనర్థములు వాటిల్లుట సహజము. కె. వెంకటేశ్వరరావు

## సంధులు

తెలుగు టీచరంటే క్లాసంతాఅనువుగానే చూసేవారు. ఆయన క్లాసులో అడుగుపెట్టగానే వేళాకోళాలు వెక్కిరింతలు ప్రారంభమయేవి.

ఓనాడు మేష్టారు రామునుద్దేశించి—"రామూ నీకు సంధులు తెలుసురా" అన్నాడు.

రాము—తెలుసండి.

మాష్టారు—ఏవేవి?

రాము—గాజులవారి సందు, బ్రాహ్మణులసందు, టౌన్‌హాల్ సందు, హాస్పిటల్ సందు, మొదలైనవిసార్!

క్లాసంతా గొల్లుమన్నారు. మేష్టారుకి కోపంవచ్చింది.

"గ, స, డ, ద, వా దేశసంధి తెలుసురా?" అన్నాడు.

రాము—"తెలుసు సార్!"

మేష్టారు—"ఏదీ సూత్రం చెప్పు"

రాము—"క, చ, ట, త, పలకు గ, స, డ, ద, వలు గ, స, ద, వలకు పచ్చడిముక్కలు అగునుసార్"

మళ్లాక్లాసు గొల్లుమంది, మేష్టారు రామూగాడిచెంప చెళ్లుమనిపించి "చెప్పు రెండవ సూత్రం చెప్పు" అన్నాడు కోపంతో. రాము కన్నీరు తుడుచుకుంటూ "చెంపకు చేయిపరంబైన కంటినీరు ప్రధానంబులుసార్" అన్నాడు.

మేష్టారు జాలిగా "కూచో కూచో" అన్నారు.

"శ్రీమాలిన్"

## వింత సహాయం

రామయ్యా మహాలోభి యుక్తిపరుడు కూడా. ఒక సుందరమైన భవనము వానికికలదు. గజాలులేనివే ఆగది కిటికీలన్నీ. కిటికీలకు వార్నిషు వేయించ లేదు.

రామయ్యా తనభార్య ఒత్తిడివల్ల విసుక్కొంటూ ఆ కిటికీలకు రంగులు వేసి, కిటికీకి ఒకరకపు జంతువు బొమ్మ తలుపులుమీద వ్రాయించాడు. దానిలో కుక్కబొమ్మగల కిటికీ తలుపులు మొదటే బింకంగూడి అతి కష్టము మీదగాని వచ్చేవికావు. దానికి తోడుగ ఆ తలుపులకే వార్నిషు ఎక్కువగా వేయించాడు. ఇప్పుడు అవి యెంత గింజుకొన్న రావటము లేదు. భార్య "వడ్రంగిని పిలిపించమ" ని చెప్పినను, లోభముచే పిలిపించక, ఆ కిటికీ తలుపులు వేసేయటం చేసాడు.

ఆ కిటికీ ఉన్న గదికి ప్రక్కగదే రామయ్యా పడకగది. ఒకరోజు ఒక దొంగ రావడము రామయ్యా భార్యగమనించి, భర్తతో చెప్పగా రామయ్యా చిన్న యుక్తి పన్నదలచాడు. దొంగ కుక్కబొమ్మగల కిటికీవద్దనే నిలబడియున్నాడు. రామయ్యాభార్య చేతికి ఒక భరిణ, అద్దము, దువ్వెనయిచ్చి కుక్క కిటికీ దగ్గర పెట్టమని గట్టిగా చెప్పాడు. తర్వాత "ఒసేవ్! భరిణ నెక్కడ పెట్టావే" అని దొంగకు వినపడేలా అన్నాడు. భార్య "కుక్కబొమ్మ కిటికీ